# అన్నదానంతో ప్రజాసేవకు అర్థం చెప్పిన నాయకత్వం

**– భూపతి శ్రీనివాసరావు మూడు జయరాం ఆధ్వర్యంలో ఘనంగా రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు**





చర్చ,కొత్తగూడెం:రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాం సమర్థవంతంగా ముందుండి నిర్వహిస్తూ, అన్నదానం ద్వారా ప్రజాసేవకు స్పష్టమైన అర్థం చెప్పారు.పుట్టినరోజు వేడుకలలో భాగంగా ముందుగా పేదలు, నిరుపేదలు, కార్మిక వర్గాల కోసం విస్తృతంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై అన్నదానం స్వీకరించగా, సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల మన్ననలు పొందింది. సామాజిక బాధ్యతను గుర్తుచేసేలా సాగిన ఈ సేవా కార్యక్రమం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అనంతరం రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్రకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటూ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాం మాట్లాడుతూ, మద్దిరాజు రవిచంద్ర ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న నా యకుడని కొనియాడారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర స్థాయిలో సమర్థవంతంగా తన వాణిని వినిపిస్తున్నారని తెలిపారు.అలాగే పార్టీ బలోపేతం, ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థంగా అందేలా చేయడంలో భూపతి శ్రీనివాసరావు, మూడు జయరాం నిరంతరం కృషి చేస్తున్నారని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రశంసలు వ్యక్తం చేశాయి. ప్రజలతో నేరుగా మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం క్రమశిక్షణతో, ఉత్సాహభరితంగా కొనసాగింది.

# పదునైన అక్షరానికి పాతికేళ్లు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:పత్రికా రంగంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జర్నలిస్టు చంద్ర నరసింహారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, చంద్ర నరసింహారావు ఒక ఉద్యమకార జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర ఆకాంక్షలు, ప్రజల సమస్యలను అన్ని పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా తనదైన శైలిలో ప్రజల ముందుకు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు తన శైలితో బలాన్ని చేకూర్చిన జర్నలిస్టుగా చంద్ర నరసింహారావు గుర్తింపు పొందారని అన్నారు.ఈ సందర్భంగా భాషా జర్నలిస్టు షేక్ షాబీర్ మాట్లాడుతూ, సమాజ హితానికి జర్నలిస్టులు ఎలా ఉపయోగపడగలరో వివరించారు. కవులు, కళాకారులను వెలుగులోకి తీసుకురావడంలోనూ, ప్రాంతీయ సమస్యలను ప్రజల దృష్టికి తీసుకువచ్చుడంలోనూ జర్నలిస్టు పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, కవులు, కళాకారులు పాల్గొని చంద్ర నరసింహారావుకు అభినందనలు తెలిపారు.

# 28 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని వీడిన మావోయిస్టు ఆవుల బాలమల్లు (పుష్ప)





చర్చ బెల్లంపల్లి :సుదీర్ఘ కాలం పాటు అజ్ఞాతంలో గడిపిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చందవెల్లి గ్రామానికి చెందిన మావోయిస్టు కీలక నేత ఆవుల బాలమల్లు అలియాస్ పుష్ప (45) ఎట్టకేలకు ఆయుధాన్ని వీడారు. ఛత్తీస్‌గఢ్‌లోని ధమ్తారి జిల్లాలో శుక్రవారం పోలీసుల ఎదుట లొంగిపోయిన తొమ్మిది మంది మావోయిస్టులలో ఈమె కూడా ఉన్నట్లు రాయ్?పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా అధికారికంగా ప్రకటించారు.బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన బాలమల్లు, తన భర్త జాడి వెంకటి అలియాస్ సురేష్‌తో కలిసి 28 ఏళ్ల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లారు. గత ఏడాది సెప్టెంబర్?లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని గరియాబంద్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జాడి వెంకటి మృతి చెందిన విషయం విదితమే. ఆ సమయంలోనే "పుష్పా.. ఇంటికి వచ్చేయ్ బిడ్డా" అంటూ ఆమె తల్లి ఆవుల పోశమ్మ, సోదరులు మీడియా వేదికగా కన్నీటి విజ్ఞప్తి చేశారు. భర్త ఎన్?కౌంటర్ జరిగిన నాలుగు నెలల తర్వాత మె ఆయుధాన్ని వీడి జనజీవన ప్రవంతిలోకి రావడంతో చంద్రవెల్లిలో ఆమె బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కీలక కేడర్‌తో కలిసి లొంగుబాటు ఛత్తీస్‌గఢ్ పోలీసుల సమాచారం ప్రకారం.. లొంగిపోయిన తొమ్మిది మందిలో ఏడుగురు మహిళా కేడర్లు ఉండగా, అందులో బాలమల్లు అత్యంత కీలకమైన వ్యక్తి. వీరంతా ఒడిశా మావోయిస్టు కమిటీలోని ధమ్తారి–గరియాబంద్–నువాపాడ డివిజన్ పరిధిలోని నాగరి, సితానది ఏరియా కమిటీలు మరియు మెయిన్‌పూర్ లోకల్ గెరిల్లా స్క్వాడ్ కు చెందిన వారు. లొంగిపోయిన ఈ తొమ్మిది మందిపై ప్రభుత్వం మొత్తం రూ. 47 లక్షల రివార్డును ప్రకటించింది. ఇందులో ఒక్క బాలమల్లు (డీవీసీఎం హోదా) పైనే రూ. 8 లక్షల రివార్డు ఉండటం గమనార్హం.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**









చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను సందర్భంగా అవగాహన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో శనివారం నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.కొనసాగిన ర్యాలీ మార్గం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ.. బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోట, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా తిరిగి పరేడ్ గ్రౌండ్?లో ముగిసింది. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారికి పోలీస్ శాఖ తరపున కలెక్టర్ హెల్మెట్లను పంపిణీ చేశారు.

హెల్మెట్ ధారణ ప్రాణరక్ష – కలెక్టర్ పమేలా సత్పతి ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి తెలంగాణ డీజీపీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినకార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు అవుతోందని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా మన దేశంలో 22 కోట్ల 10 లక్షల బైక్?లు ఉన్నాయని, ప్రమాదాలు జరిగినప్పుడు తలకి గాయం కాకుండా ఉంటే ప్రాణాపాయం తప్పుతుందని గుర్తు చేశారు. వాహనదారులు వ్యక్తిగత భద్రత పాటిస్తూ, ఇతరులను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు.

**90 శాతం ప్రమాదాలను నివారించవచ్చు – సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గతేడాది గణాంకాలను వివరించారు. గత ఏడాది కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 200 మంది మరణించగా, అందులో 40 శాతం (80 మంది) టూ వీలర్ వాహనదారులేనని అన్నారు. మరణించిన వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటిస్తే 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలందరూ పోలీసులకు సహ కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంక ట స్వామి, యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృ జన్ రెడ్డి, తిరుమల్ మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



చర్చ:- హుస్నాబాద్:శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాల పాత్ర కీలకం ఏసిపి సదానందంగ్రామాల్లో భద్రతను పటిష్ఠం చేయడంలో సిసి కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని హుస్నాబాద్ ఏసిపి సదానందంపేర్కొన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో జి–ఫైవ్‌టౌన్‌షిప్ యాజమాన్యం మరియు గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన 6 కమ్యూనిటీ సిసి కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసిపి సదానందం మాట్లాడుతూ నేరాల నియంత్రణకు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించడానికి సాంకేతికత ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతగా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన జి–ఫైవ్ టౌన్‌షిప్ యాజమాన్యాన్ని గ్రామస్థులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ కే. శ్రీను, ఎస్ఐ లక్ష్మారెడ్డి, విపిఓ ఎన్. నరేష్., ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు. జి–ఫైవ్ టౌన్‌షిప్ యాజమాన్యం, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు.నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని, ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఎస్ ఐ లక్ష్మారెడ్డి కోరారు.

## బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు




చర్చ:- కోహెడ: మండలంలో శనివారంరోజు :అనధికార మద్యం అమ్మకాలపై సివిల్ మరియు ఎక్సైజ్ పోలీసుల సంయుక్త దాడులుకోహెడ మండల వరికోల్ గ్రామం లో శనివారం నాడు సివిల్ మరియు ఎక్సైజ్ పోలీసుల సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అనధికారంగా మద్యం అమ్ముతున్న పలువురి వద్ద మొత్తం (7.2)లీటర్ల మద్యం మరియు (5.85)లీటర్ల బీరు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తుల పై కేసులు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారుఈ దాడుల్లో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సై దామోదర్, కోహెడ ఏఎస్సై కనకయ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి వర్ధంతి వేడుకలు



చర్చ:- కోహెడ :- మండలంలో :ఘనంగా మాజీ ఎంపీటీసీ వర్ధంతి వేడుకలునివాళులు అర్పించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులు.ప్రజా సమస్య ల పై నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి బాల్ రాజ్.బి ర్ స్ జిల్లా నాయకులు బింరెడ్డి రాజి రెడ్డి.కోహెడ మండలం లో రెవిన్యూ మండల పరిషత్ పోలీస్ స్టేషన్ వివిధ పనుల నిమిత్తం వచ్చే పేద ప్రజల కు అందుబాటులో ఉంటూ వారి సమస్య ల పై పోరాడి పరిష్కారించిన వ్యక్తి జేరిపోతుల బాల్ రాజ్ అని బి ర్ స్ జిల్లా పార్టీ నాయకులు బింరెడ్డి రాజి రెడ్డి అన్నారు. ఈ రోజు చేంచల్ చెరువు పల్లి గ్రామం లో బాల్ రాజ్ 4వ వర్ధంతి సందర్బంగా అయన చిత్ర పటానికి పూల మాల నివాళులు అర్పించారు అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ దళితులో రాజకీయ చైతన్యం నింపి వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాల ను అందించారు అని అన్నారు. 35 ఏళ్ల పాటు ప్రజా జీవితంలో ఉండి ఎంపీటీసీ గా సేవలు అందించారు అని అన్నారు.అయన జీవితం నేటి యువత కు స్ఫూర్తి అన్నారు. డబ్బు అనే వ్యామోహం లేకుండా పేదల కోసం పరితపించే వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమం లో న్యాయవాది జేరిపోతుల కిరణ్ కుమార్ బి ర్ స్ మాజీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్ మంద సురేష్ గౌడ్, ఉప సర్పంచ్ తుటి రాంరెడ్డి జేరిపోతుల మల్లేశం, అన్నవేణి బిక్షపతి, ఎల్లబోయిన ఎల్లయ్య మంద చిన్న పవన్ జే. సంపత్ వై. వెంకటేష్ మంద గాలయ్య జే. తిరుపతి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 17న నవపంచమ రాజయోగం .. వీరికి కుబేర యోగం



వేద జ్యోతిష్య శాస్త్రంలో ఫిబ్రవరి 17వ తేదీన దేవతల గురువు అయిన బృహస్పతి, గ్రహాల రాకుమారుడు అయిన బుధుడు తో కలిసి నవ పంచమ రాజయోగం ఏర్పరుస్తూ ఉన్నాడు. గ్రహాలలో శక్తివంతంగా భావించే బృహస్పతి ప్రతి రాశిలోనూ ఒక సంవత్సరం పాటు ఉంటాడు. అయితే 2026 సంవత్సరంలో మాత్రం మూడు సార్లు రాశులను మారుస్తూ సంచారం చేస్తున్నాడు.నవపంచమ రాజయోగంతో అదృష్ట రాశులుప్రస్తుతం బృహస్పతి మిధున రాశిలో ఉన్నాడు. జూన్ రెండవ తేదీ వరకు అక్కడే ఉంటాడు. మిధున రాశి లోని బృహస్పతి బుధుడితో సంయోగం చెంది ఏర్పరిచిన నవ పంచమ రాజయోగం కొన్ని రాశుల వారికి అదృష్టాన్ని తీసుకువస్తుంది. మరి ఆ రాశుల గురించి ప్రస్తుతం తెలుసుకుందాం.కర్కాటక రాశి జాతకులకు నవ పంచమ రాజయోగం కారణంగా అదృష్టం కలిసి వస్తుంది. ఈ రాశిలో జన్మించిన వారికి అదృష్ట అనుకూలంగా ఉంటుంది. ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతారు. జీవితంలో సంతోషాలు వస్తాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి లాభాలు వస్తాయి. ప్రేమ సంబంధాలు బలపడతాయి. బ్యాంకింగ్ మరియు పరిశోధనలు రంగం వారికి కలిసి వస్తుంది. స్నేహితుల నుండి మద్దతు లభిస్తుంది. అనవసరపు ఖర్చులు తగ్గుతాయి.కుంభరాశినవ పంచమ రాజయోగం కుంభరాశి జాతకులకు ప్రయోజనాలను చేకూరుస్తుంది. బుధుడు ఈ రాశిలో లగ్న గృహంలో, నెరవేరుతాయి.

